# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 173 పేజీలు - 8 శనివారం 17 మే 2025


## అత్యంత బలహీనంగా ఇండియా కూటమి

**- కాంగ్రెస్ నేత చిదంబరం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 16:** కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష ఇండియా కూటమి కేంద్రంలోని అధికార ఎన్డీయే కూటమికి దీటుగా నిలబడలేకపోతున్నదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పీ చిదంబరం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తులో కోలుకోవటంపై అనుమానం వ్యక్తం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికల నాటికి కూడా కోలుకునేలా కనిపించటం లేదని అన్నారు. కూటమిలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. 'ఇండియా కూటమి బలహీనంగా కనిపిస్తున్నది. పుంజుకోవడానికి సమయం పడుతుంది' అని అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ




**తొలి అక్షరం/హైదరాబాద్,మే16:** వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం

☛కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 16:** ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏ పాటిది? అనే కీలక విషయాలను వెల్లడించిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు- జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం

వివరాలు 2లో

## ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి






## పిల్లలమర్రి చెంత... అందాల భామల కేరింత

**తొలి అక్షరం/మహబూబ్ నగర్,మే16:** జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సందడి చేశారు.సుమారు 750 సంవత్సరాల చరిత్ర గల పిల్లల మర్రి చెట్టు- చరిత్రని గైడ్స్ వివరించారు. పిల్లల మర్రి చెట్టు దగ్గర ఏర్పాటు- పోతరాజు, బోనాలు ఆకట్టుకున్నాయి. 22 మంది అతివలు రెండు గ్రూపులుగా విడిపోయి

వివరాలు 2లో

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

**- రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు**



**తొలి అక్షరం/కాళేశ్వరం,మే16:** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారె అప్పజేప్పారు.

వివరాలు 2లో



## వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

- సిరిసిల్లలో భూభారతిపై అవగాహన
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/సిరిసిల్ల,మే16:** వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన

వివరాలు 2లో

## మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

- ☛తెలంగాణలో కాంగ్రెస్ కమిషన్ సర్కార్
- ☛ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన కెటిఆర్
- ☛తన వ్యాఖ్యలపై దుష్ప్రచారం చేస్తున్నారన్న సురేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,మే16:** వరంగల్‌లో గురువారం మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపాయి. మంత్రులు డబ్బులు తీసిన తర్వాతే ఫైళ్లపై సంతకాలు పెడతారని ఆమె చెప్పిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా శుక్రవారం స్పందించారు. కొండా సురేఖ మాట్లాడిన కొన్ని నిజాలకు అభినందనలు అని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ కమిషన్ సర్కార్ నడుస్తోందని విమర్శించారు. 30 శాతం కమిషన్ లేకుండా ఫైళ్లపై మంత్రులు సంతకాలు పెట్టరని వారి సహచర మంత్రులే చెబుతున్నా

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

☛రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు ☛మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,మే16:** తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియ చేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డు వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు- పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు

వివరాలు 2లో

# పిల్లలమర్రి చెంత... అందాల భామల కేరింత

(మొదటి పేజీ తరువాయి)

టూరిస్ట్ ప్లేసులను సందర్శించారు. తెలంగాణ చరిత్రను తెలిపే శిల్పాలను పరిశీలించారు. పురావస్తు మ్యూజియాన్ని, రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. మే 17న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ స్పోర్ట్స్ ఫినాలే ఉండనుంది. మే 17న తెలంగాణ ఎక్స్ పీరియం ఎకో టూరిజం పార్క్ సందర్శన, తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్, కల్చరల్ ఈవెంట్. మే 19న కం-టె-స్టెంట్ల స్టేట్ సెక్రటేరియట్ టూర్, ట్యాంక్ బండ్, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ విజిట్. మే 20, 21న టీ- హబ్ ఆధ్వర్యంలో కాంటినెంటల్ ఫినాలే. మే 21న శిల్పారామంలో ఆర్ట్స్, క్రాఫ్ట్స్ సెషన్ ఉంటుంది.

# కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

(మొదటి పేజీ తరువాయి)

భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు-చేశారు. గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్ధమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. -టె-ంపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.

# ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం


(మొదటి పేజీ తరువాయి)

చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటు-చేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు- జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్దేశం అన్నారు.

# హరీష్ రావు నివాసానికి కెటిఆర్

## - అమెరికాకు కవిత ప్రయాణం

**తొలి అక్షరం/హైదరాబాద్,మే16:** తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు- తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ-ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు.



# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

**తొలి అక్షరం/భుజ్,మే16:** దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ.. ' ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్థరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

- ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే16:** భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.



# మంత్రి కొండా సురేఖ నిజాలు మాట్లాడారు

(మొదటి పేజీ తరువాయి)

రని, సచివాలయం లోపల కాంట్రాక్టర్లు ధర్నాలు చేయడం చూస్తే, ఈ వ్యవస్థలో కమిషన్ వ్యవహారం ఎంత లోతుగా ఉందో స్పష్టమవు తోందన్నారు. మంత్రుల పేర్లను బహిర్గతం చేసి ప్రజలకు సత్యం చెప్పాలని కొండా సురేఖని కోరుతున్నానని, రేవంత్ రెడ్డి లేదా రాహుల్ గాంధీ, ఈ ఆరోపణలపై విచారణకు ఆదేశిస్తా రా? అంటూ కేటీఆర్ విమర్శల వర్షం కురిపిం చారు. అయితే దీనిపై కొండా సురేఖ వివరణ ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ తప్పుగా ప్రచారం చేస్తోందని, తన మాటల ఉద్దేశం గత ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులపైనేనని స్పష్టం చేశారు. పనులకు అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అన్నదే నా మాట. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై ఎలాంటి విమర్శలు చేయలేదంటూ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తప్పుడు ప్రచారానికి తావు ఇవ్వడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. ఓ అభివృద్ధి కార్యక్రమానికి భూమి పూజ సందర్భంగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. వరంగల్‌లోని కృష్ణా కాలనీలో బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి అరబిందో ఫార్మా కంపెనీ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.4.5కోట్లతో భవనం నిర్మించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. 'క్లియరెన్స్ కోసం మంత్రుల వద్దకు కొన్ని ఫైల్స్ వస్తుంటాయి. మామూలుగా మంత్రులు అలాంటి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకుని క్లియరెన్స్ ఇస్తుంటారు. మేం మాత్రం మాకు నయా పైసా ఇవ్వాల్సిన అవసరం లేదు.. సామాజిక బాధ్యతగా స్కూల్‌ను అభివృద్ధి చేయాలని కోరాం' అని ఆమె వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది.తన వ్యాఖ్యలు కలకలం సృష్టించడంతో కొండా సురేఖ వివరణ ఇచ్చారు. భారాస ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను ఉద్దేశించి తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ఇలా తప్పుడు ప్రచారం చేయడం సహేతుకం కాదని చెప్పారు. ఏ పని-కై-నా అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారని అన్నానని తెలిపారు.

# వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్‌లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు



**తొలి అక్షరం/రామన్నపేట మే 16:** రామన్నపేట మండలం నిర్నంల గ్రామంలో ఎంపీ యుపిఎస్ ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా పిల్లలకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను నాణ్యమైన విద్యతోపాటు పుస్తకాలు నోట్ బుక్స్ రెండు జతల బట్టలు నాణ్యమైన భోజనం పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేస్తుంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పైన ప్రభుత్వ ఉపాధ్యాయుల పైన నమ్మకం ఉంచి వారి యొక్క పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన పునాదులు కేవలం ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే అందుతాయని తెలిపినారుప్రభుత్వ పాఠశాలలో చదివిన రాష్ట్రంలో ఎంతోమంది గొప్ప ఐఏఎస్ ఆఫీసర్స్ ఐపీఎస్ ఆఫీసర్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నత స్థాయి ఉద్యోగాలను పొందినారు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల పైన నమ్మకం ఉంచి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపినారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాకి శ్రీనివాస్ రెడ్డి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

# బర్రెల ఆచూకీ తెలుపగలరు

**• బత్తుల. కోటేశ్వర్ రెడ్డి, పాడి రైతు నీర్నంల**



**తొలి అక్షరం/రామన్నపేట మే 16:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన పాడి రైతు బత్తుల. కోటీశ్వర్ రెడ్డి మొత్తం మూడు గేదలు (బర్రెలు) గత 15 రోజుల క్రితం ఇంటి దగ్గర నుండి బావి దగ్గరికి మేతకు తోలుకపోయి తన పొలంలో మేస్తున్నాయి అని మంచినీరు త్రాగడానికి ఇంటికి వచ్చి తిరిగి పొలం దగ్గరికి వెళ్ళగా గేదలు కనిపించడం లేదని చుట్టుపక్కల రైతులను అడగగా బర్లు మేసుకుంటూ చెరువు కింది పొలాల వరకు వెళ్లాయని తెలిపారు నాటి నుంచి ప్రతి రోజు ఐదు నుంచి ఆరు గంటలు చుట్టుపక్కల గ్రామాలు అయినా నిదానపల్లి ఇంద్రపాలనగరం శోభనాద్రిపురం లక్ష్మాపురం దుబ్బాక మునిపంపుల పల్లివాడ గ్రామాలు తిరిగి ఆయా పాడి రైతులకుసమాచారం ఇస్తూ వస్తున్నాను దయచేసి ఎన్నారం నుంచి రామన్నపేట వరకు లక్ష్మాపురం నుంచి రామన్నపేట వరకు ఇంద్రపాలనగరం నుంచి కొమ్మాయిగూడెం వరకు జనం పెల్లి నుంచి కక్కిరేణి వరకు పాడి రైతులకు ఎవరికైనా గేదలు కాన వచ్చిన ఆయా ప్రాంతాలలో సంచరిస్తూ ఉన్న ఒక పాడి రైతుగా రైతులను వేడుకుంటున్నా నా యొక్క నెంబర్. 970 451 6772కి వివరాలు తెలుపగలరు

# కృతజ్ఞతాభివందనాలు: ఉత్సవ కమిటీ వెల్లంకి



**తొలి అక్షరం/రామన్నపేట మే 16:** రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ మారెమ్మ తల్లి దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి, శ్రీ మారెమ్మ తల్లి, శ్రీ కోట మైసమ్మ తల్లి ,శ్రీ ముత్యాలమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయడానికి మనస్ఫూర్తిగా సహకరించిన గ్రామ ప్రజలందరికీ ఉత్సవ కమిటీ పక్షాన పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కి, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కి వెల్లంకి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదములు. ఈ ఉత్సవాలలో పార్టీ రహితంగా భాగస్వాములై కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడానికి పాటుపడిన మాజీ ప్రజా ప్రతినిధులకు, పెద్ద మనసుతో విరివిగా విరాళాలు అందించిన దాతలకు, వివిధ కుల సంఘాల బాధ్యులకు, బైండ్ల (శక్తి) కళాకారులకు అన్ని రకాల పనివారలకు, గ్రామపంచాయతీ సిబ్బందికి, కమిటీ సభ్యులకు ,కమిటీలో ప్రాతినిధ్యం లేకున్నా ఉత్సవాల విజయవంతం కోసం రాత్రింబవళ్లు శ్రమించిన పెద్దలు యువకులకు కృతజ్ఞతాభివందనాలు.గ్రామదేవతల ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ ఉత్సవ కమిటీ వెల్లంకి

# విద్యుత్ షాక్‌తో 6 గేదెల మృతి...

**• విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం? • రైతుల ఆవేదన?**

**• ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలి**

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 16:** మండలంలోని భోజన్నపేట గ్రామంలో ఉదయం ఎనిమిది గంటల సమయంలో శుక్రవారం 6 గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లుగండు వెంకన్న పిరేనకి రాములు పేసారి రవి భూర్గుల మల్లయ్య ఇండ్ల సంపత్ యజమాని తెలిపారు.అనంతరం రైతులు మాట్లాడుతూ.సుమారు 50 వేల రూపాయల విలువగల బర్రె మరణించడంతో.. ఆరుగురు రైతులకు నష్టం వాటిల్లిందని విద్యుత్ శాఖ రైతులకు న్యాయం చేయాలని తెలిపారు. అలాగే నష్టపరాన్ని ఇచ్చి.. ఆదుకోవాలని రైతు తన గోడ వ్యక్తం చేశారు. అనంతరం గురువారం రాత్రి అకాల వర్షాలు గాలి దుమ్ముదులతో మెరుపులతో గాలి రావడంతో విద్యుత్తు వైర్లు తెగి పలు సెలకలలో పడిపోయినట్లు రైతులు తెలిపారు దాని నిర్లక్ష్యమే శుక్రవారం ఈ ఆరు బర్రెలు మృతి చెందినట్లు రైతులు తెలిపారు ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని వాళ్లు కోరారు



# సామాజికవేత్త డా. కొమ్ము వెంకన్న బాబు కుటుంబానికి పరామర్శ

**• మాజీ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్, కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి.. • ఇలాంటి దుర్ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించేవే సమాజంగా మేలుకోవాలి..**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 16:** ఇటీవల డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో, మాజీ జడ్పిటిసి, తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ అయిన శ్రీమతి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి వారి కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఇలాంటి దుఃఖదాయక ఘటనలు మనసును కలచివేస్తాయి. మనం కలసి సమాజంలో ఆత్మహత్యలపై అవగాహన పెంచాలి. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొనేలా మనం తోడ్పడాలి" అని సూచించారు.. డా. వెంకన్న బాబు కుటుంబ సభ్యులను, కీర్తిశేషులు డాక్టర్ మహర్షి సతీమణి డాక్టర్ రజిత ను ఓదార్చిన తాండ్ర విశాల , వారికి అవసరమైన మానసిక బలాన్ని అందించేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి బాధను పంచుకున్నారు.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర శ్రావణ్ రెడ్డి కూడా డా. వెంకన్న బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం చైతన్యవంతంగా స్పందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు

**• పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు**

**• కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 16:** 7 శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ బృందం శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. మొదట శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు.తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కూరెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన బడిబాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల కూరెళ్ల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూరెళ్ళ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు .శుక్రవారం రోజు కూరెళ్ళ గ్రామంలోని స్వయం సహాయక గ్రూప్ సభ్యులను కలిసి వారికి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మాట్లాడుతూ కంప్యూటర్ ల్యాబ్, మధ్యాహ్న భోజనము, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అన్ని రకాలుగా విద్యార్థులకు అందిస్తున్నాము .మరియు విద్యార్థులు 100కు 100% ఉత్తీర్ణత సాధించారు అని అన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కూరెళ్ల(మన)గ్రామంలో నిలబెట్టుకోవాలంటే మీ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల కన్నా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే చక్కటి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అదేవిధంగా ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి గురుకుల పాఠశాలలకు కూడా వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ గడ్డం అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు కోమతం శ్రీను ,వేణు , రామానుజమ్మ , మరియు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బాల్య మిత్రులదే బలం 1993-94 క్లాస్మేట్స్ ల(టూరు) విహారయాత్ర



**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన 1993-94 జడ్పీహెచ్ఎస్ నెక్కొండలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలిసి కట్టుగా ప్రతి వార్షికోత్సవానికి ఒక విహారయాత్రను విజయ వంతంగా చేస్తున్నాము. విహారయాత్ర చాలా సంతోషంగా చేసినాము. ఇప్పటికీ కూడా 32 సంవత్సరాల నుండి అందరూ స్నేహితులు కలిసికట్టుగా చాలా సంతోషంగా విహారయాత్రలు మరియు వివిధ కార్యక్రమాలు చేస్తున్నాము. ఒక్కొక్కసారి ఫ్యామిలీతో కూడా విహారయాత్ర చేస్తున్నాము. గత సంవత్సరము తిరుపతి అరుణాచలం విహారయాత్ర కూడా చేశాము.ఈ సంవత్సరం అందరూ కలిసి కట్టుగా ఢిల్లీ- సిమ్లా- కులు మనాలి-అమృత్సర్, అగ్రా, విహారయాత్ర ముగించుకున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట మే 16:** రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, గోశిక వెంకటేశ్వర్లు కుమార్తె నూతనపట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో బోగారం మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి బోగారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు హరి ప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండాల సతీష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకుడు బైగా మహేష్, చెరుగోని నవీన్, వనం కృష్ణయ్య, మేడ అంజి,మేడ సురేష్, సాయి, నగేష్, నాగరాజు, రాజు,గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు మహబూబాబాద్ మండలం, రెడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీమతి, శ్రీ. నర్సింగ హైమ - శ్రీనివాస్ కుమార్తె చిఎలఎఎసౌఎ హిమబిందు - చిఎఎ వినయ్ ల వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక నాయకుల ఆహ్వానంపై వారు ఈ వేడుకలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ, వివాహం ఓ పవిత్రమైన బంధం. కుటుంబ విలువలు, సాంప్రదాయాలను నిలబెట్టే వేడుకలు సమాజంలో ఐక్యతకు దోహదపడతాయి, అని తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,పట్టణ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి


**తొలి అక్షరం/మంథని:మే16:** విద్యుత్ షాక్‌కు గురై పాడి ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం రోజున మంథని మండలం నాగెపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది.అదే గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ ఆవు ఎస్ ఎస్ 29 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ రూ.70 వేలు ఉంటుందని రైతు తెలిపాడు.విద్యుత్ శాఖ వారు స్పందించి నష్టపరిహారం అందించాలని విద్యుత్ సిబ్బందిని రైతు వేడుకున్నాడు..

## పులగురు ఉప్పమ్మ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 16:** దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఇటీవల పులగురు ఉప్పమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్, ఆయన వెంట తొర్రూర్ ఏ ఎం సి వైస్ చైర్మన్, దంతాలపల్లి మండల అధ్యక్షులు బట్టు నాయక్, మండల నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/దంతాలపల్లి మే 16:** శుక్రవారం రోజు దంతాలపల్లి మండల కేంద్రంలో బాలాజీ ఫంక్షన్ హాల్లో చిలుముల శ్రీనివాస్ కుమార్తె సౌమ్య వెడ్స్ మణికుమార్ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాము గౌడ్,AMC వైస్ చైర్మన్ తొర్రూర్ , దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,పోన్నేటిబాలాజీ, మాజీ ఎంపిటిసి కడుదుల మధుకర్ రెడ్డి, దుండి వెంకటేశ్వర్లు, వీరన్న,రవి,సంపత్,సందీప్, అజయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగను గ్రామస్తులందరూ దిగ్విజయ పరిచవలసిందిగా మనవి: బొడ్రాయి కమిటీ

**తొలి అక్షరం/దంతాలపల్లి మే 16:** దంతాలపల్లి మండలంలోని దాట్ల గ్రామ ప్రజలకు బొడ్రాయి గ్రామ దేవత పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ది 31/5/25 తారీకున గ్రామ దేవతలకు తోరణాలు కట్టి ఆడబిడ్డలచే గంగాజలము పూజించటం పోయటం జరుగుతుంది. అదేవిధంగా 1/6/25 తారీకున పోతురాజుల కాడ గ్రామదేవతల కాడ యాటలు కోసుకోవడం జరుగుతుంది ఈ రెండు రోజుల పండుగకు గ్రామస్తులందరూ హాజరై దిగ్విజయపరిచవలసిందిగా అందరికీ సవినమేముగా నమస్కరిస్తూ తెలియజేయడం జరుగుతున్నది గ్రామస్తులందరూ సహకరించగలరని తెలియపరుస్తూ. ఇట్లు బొడ్రాయి కమిటీ కమిటీ

## 16,వ వార్డు తంగడపల్లి సాయి నగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం

**- పాల్గొన్న ప్రజల మనిషి రాజన్న**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మరియు పట్టణ కేంద్రంలోని 16,వ వార్డు తంగడపల్లి సాయి నగర్ కాలనీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఆయనతో పాటు టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎండీ బాబా షరీఫ్, రావుల స్వామి, ఆవుల యేసు, శ్యామకూరి యాదయ్య, ఎండీ ఏజాస్, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూని అడ్డుకోండి- ప్రాణాలను రక్షించండి

**● చికిత్స కన్నా- ముందు జాగ్రత్త మిన్న: వైద్యాధికారి డాక్టర్ చైతన్య**




**తొలి అక్షరం/దంతాలపల్లి మే 16:** జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ చైతన్య మరియు సెకండ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగినది. ర్యాలీ అనంతరము ప్రాథమిక ఆరోగ్య కేంద్రము దంతాలపల్లి లో వైద్యాధికారి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ డెంగ్యూ ని అడ్డుకోండి- ప్రాణాలను రక్షించండి,చికిత్స కన్నా- ముందు జాగ్రత్త మిన్న, నీటి నిల్వ తొలగించండి- డెంగ్యూ మాయం చేయండి, నీరు నిలవలేదు- దోమ లేదు, డెంగ్యూ లేదు పగటిపూట కుట్టే దోమ- టైగర్ దోమ, టైగర్ దోమ కుడితే డెంగ్యూ వ్యాధి వస్తుంది. ఆరోగ్య సిబ్బంది తమ ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా తగు శాఖ అధికారికి లేదా గ్రామ పంచాయతీ కార్యదర్శి సమన్మయంతో దోమల పెరుగుదలను అరికట్టి దోమలు కుడితే వాటి ద్వారా వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారములో ప్రతి శుక్రవారం వారు వాడుకునే నీటి నిల్వ పాత్రలను ఆరబెట్టాలని వైద్య సిబ్బంది సూచించాలని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో సెకండ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కవిత మరియు PDMOS వాణి, అనూష ,చందు, MLHPS వెంకటేష్ రేవతి, మమత హెల్త్ సూపర్వైజర్స్ బీమా,సుజాత, మంగమ్మ హెల్త్ అసిస్టెంట్ చలపతిరావు, శ్రీనివాసులు సిస్టర్స్ సుమతి, విజయ, నాగలక్ష్మి,నిర్మల, అనూష ఆశాలు పాల్గొనడం జరిగినది.

# రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రధాన రహదారిపై రాస్తారోకో...

**● అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజున ఐకేపీ మరియు పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల కేంద్రంలోని మోత్కూర్-రాయిగిరి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించిన అఖిల పక్ష నాయకులు భారీగా నిలిచిపోయిన వాహనాలు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేయాలి కానీ రవాణా చేసే లారీల యాజమానులు బస్తాకు 2 నుంచి 8 రూపాయల వరకు డిమాండ్ చేయండవలన రైతుల్లో అసంతృప్తితో నిరిక్షించవలసి వస్తుంది. లారీయాజమానులను రైతులు నిలతీయ్యాగా రైస్ మిల్లులలో దిగుమతులు కాకా మూడు రోజుల నుంచి ఆరు రోజులు ఆగటం వలన లారీల టైర్లు డ్యామేజ్ అవుతున్నాయి అలా మేము నష్టపోతున్నామని వారి వాదనలు వినిపిస్తున్నాయి. మిల్లులకు చేరినా ధాన్యాన్ని భారీగానే తరుగు తీసివేస్తున్నందున రైతులు ఆందోళన చేపట్టారు. మిల్లుల యాజమానులు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు తప్పు తూకం చూపిస్తున్నందున సరిచూసుకోవాలని కొనుగోలు కేంద్రాల్లోని నిర్వహకులకు తెలియబర్చినట్లుగా వారినుంచి వాదనలు వినిపిస్తున్నాయి. ఏఈఓలు ధాన్యాన్ని నాణ్యత పరిశీలించి సర్టిఫై చేసిన తర్వతనే ధాన్యాన్ని తూకం వెయించుకుంటున్నామని మరి తరుగు ఏలా వస్తుంది అని రైతులు వైపు నుంచి వాదనలు వినిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కాంటాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన తర్వతనే కొనుగోలు కేంద్రాలకు ఐకేపీ మరియు పిఎసిఎస్ అధికారులు అందచేస్తున్నామని వారివైపు నుంచి వాదనలు వినిపిస్తున్నాయి. ఏవ్వరివైపు నుంచి వారి వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఇక్కడ నష్టపోతున్నది ఆరుకాలం కష్టపడి పనిచేసి పండించిన కష్టజీవి రైతులు నష్టపోతున్నందున ప్రభుత్వం మరియు అధికారులు సమన్వయంతో పనిచేసినా ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా ఉంటాయి. శుక్రవారం రోజున రైతులు మరియు అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో భారీఎత్తున రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, బిజెపిన నాయకులు గజరాజు కాశీనాథ్, బొబ్బల ఇంద్రారెడ్డి,తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అందరి ప్రియనేస్తం టీ"(తేనీరు)



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్,కవయిత్రి పత్తిపాటి మంజుల కలం నుంచి జాలువారిన కవిత అందరి ప్రియనేస్తం"టీ"(తేనీరు). ప్రాంతాలకు అతీతంగా... కొత్తవారిని పరిచయం చేసే మన ఆప్తమిత్రుడు టీ..! మస్తిష్కంలోని సమస్యలతో సతమతమౌతుంటే అమ్మ చేతి స్పర్శలా మనసుకు ఉపశమనం కల్పించే మన ఆప్తమిత్రుడు టీ ..! ప్రతి విద్యార్థి కనురెప్పలపై దాడిచేస్తున్న నిద్దురను తరిమేస్తూ చదువుల్లో సహకరించు మన నేస్తం టీ ..! దేశ సరిహద్దుల్లో మంచుకొండల్లో పహారా కాస్తున్న సైనికులకు ఆపద్బాంధవుడులా నేనున్నా నంటూ వెచ్చగా గొంతులోకిజారిపోతూ... నూతనోత్తేజం అందించు మన ఆప్తమిత్రుడు టీ ..! అమీరు గరీబు అనే తారతమ్యం లేక అందరినీ ఉషోదయ వేళ పలుకరిస్తూ .. జోష్ నింపే మన అమృత నేస్తం టీ ..! పున్నమి వెన్నెల రేయిలో సన్నగా వీచే చల్లగాలిలో మదిలో మరుగున పడిన జ్ఞాపకాల మమతలను గుర్తుకు తెచ్చే మన ఆప్తమిత్రుడు టీ ..! మనం ముద్దుగా పిలుచుకునే" టీ"(తేనీరు).. మనందరికీ ప్రియనేస్తం. మీకు ప్రశాంతమైన మరియు రుచికరమైన అంతర్జాతీయ టీ దినోత్సవ 21 మే శుభాకాంక్షలతో...మీ కవయిత్రి పత్తిపాటి మంజుల.



## ఎప్పుడూ ప్రజా క్షేత్రంలో వుండే నాయకుడు శ్రీవర్ధన్ రెడ్డి అన్న"అండగా నిలబడే మాధవి వదినమ్మ

**● బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి" దంపతులకు వివాహ వార్షకోత్సవ శుభాకాంక్షలు ● యెంకనోళ్ళ వెంకటేష్" బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 16:** శుక్రవారం నా వివాహ వార్షకోత్సవం జరుపుకుంటున్న మన ప్రియతమ నాయకుడు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ నెల్లి శ్రీవర్ధన్ అన్న దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడు శ్రీవర్ధన్ అన్నఆయనకు సపోర్ట్ గా నిలబడి రాజకీయాల్లో ఎన్ని ఓడిదుడుకులు వచ్చినా శ్రీ వర్ధన్ అన్నకు వెన్ను దన్నుగా నిలబడినిన వదినమ్మ కు ఎంతో ఋణ పడి వున్నాం వారు ఎల్లప్పుడూ ఇలాగే కలిసి వుండాలని శ్రీవర్ధన్ అన్న రాజకీయంగా మరింతగా ఎదగాలని ఆకాంక్షిస్తూ శ్రీవర్ధన్ అన్న ను మాకు దగ్గర చేసిన వదినమ్మ కు ఇద్దరికీ హృదయ పూర్వక పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూన్నాను.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం






**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని గొల్లపల్లి గ్రామంలో వివో మహాసభ మీటింగ్ నందు మహిళా సంఘాల సభ్యులతో మరియు ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్నటువంటి గ్రామ సభ్యులతో సఖి సెంటర్ వరంగల్ వారు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా సఖి సెంటర్ కేస్ వర్కర్స్ తిరుమల, స్వప్న మాట్లాడడం జరిగింది. మహిళా, శిశు, దివ్యాంగుల,వయోవృద్ధులశాఖ అధ్వ ర్యంలో సఖి సెంటర్ పనిచేస్తాయని ,మహిళలకు మరియు పిల్లలకు అందించే సేవలు వివరిస్తూ మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామని మరియు అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది.అలాగే వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి, పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098 కి ఫోన్ చెయ్యాలని తెలుపడం జరిగిందిఈ కార్యక్రమంలో సీసీ శారద, వివో ఏ సదానంద చారి, ఫీల్డ్ అసిస్టెంట్ కుమారస్వామి, మహిళా సంఘం సభ్యులు, ఉపాధి హామీ పథకానికి వచ్చిన గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే రామచందర్ నాయక్



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 16:** నరసింహుల పేట మండల కేంద్రంలో శ్రీ గంగా మాత ఉత్సవాల సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గంగమ్మను దర్శించుకున్నారు. శుక్రవారం దర్శనం అనంతరం వారు మాట్లాడుతూ యాదవ కులస్తుల ఆధ్వర్యంలో గంగాదేవి ఉత్సవాలు నిర్వహించడం ఐక్యతకు నిదర్శనం అని నాటి నుంచి నేటి వరకు యాదవ కులస్తులు నీతి తప్పకుండా ధర్మాన్ని పాటిస్తూ సమాజంలో ఉన్న మిగతా కులాలకు వారు ఆదర్శంగా నిలుస్తున్నారని వారు కొనియాడారు. యాదవులంటేనే ధైర్య పరాక్రమలతో ముందుంటారని మోసం చేసే తత్వం యాదవులది కాదని నలుగురికి మేలు చేస్తూ నలుగురితో కలిసి మెలిసి ఉండే కులం యాదవ్ అని వారు కొనియాడారు. పాడిపంటలు పశువులు మంచిగా ఉండాలని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని వారు దర్శించుకున్నట్లు తెలిపారు. నర్సింహులపేట మండల కేంద్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిలో ముందు ఉంచుతానాని గతంలో మాదిరిగా దత్తత తీసుకొని గాలికి వదిలేసే తత్వం నాది కాదనివారన్నారు. ఇప్పటికే కోటి రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే పవిత్ర దేవాలయానికి లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల రేఖ ఐలయ్య సారగొల్ల కోడి అవిలయ్య గుడి పెద్దమనిషి ఎల్లావుల ఉపేందర్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్ కంపెనీ యాకయ్య నిమ్మల శ్రీనివాస్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ నాయకులు తోట సురేష్ లింగారెడ్డి నాయకులు కాస యాకయ్య అల్వాల శ్రీనివాస్ కడుదుల కృష్ణ మహబూబ్ ఖాన్ గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ చల్ల మధుకర్ రెడ్డి సతీష్ యాదవ్ ఉపేందర్ అవిలయ్య రమేష్ వీరన్న ముఖేష్ ఉపేందర్ దోమల యాదగిరి యాదగిరి బిక్షం ఎంకన్న ఉపేందర్ ఉప్పలయ్య మల్లయ్య సోమిరెడ్డి రమేష్ అనిల్ ఈరన్న ఆలయ పూజారులు పాల్గొన్నారు.



# ధర్మపురంలో వాటర్ ప్లాంటుకు శంకుస్థాపన

● ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీజిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి ● కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ మహిళలకు ధన్యవాదాలు తెలిపిన అంకర్ల రమేష్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం ధర్మపురం గ్రామంలో శుక్రవారం రోజు వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ళ సోమిరెడ్డి, వాటర్ ప్లాంట్ దాత పారిశ్రామికవేత్త అయిన ఎగమాటి రామిరెడ్డి 1,50,000 రూపాయలు విరాళంగా ఇచ్చారు. వాటర్ ప్లాంట్ రూము దాత అయినా వ్యాపారవేత్త పల్లెర్ల వెంకన్న 70 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జింకల కనకయ్య , మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు వర్రే వెంకటయ్య ,వర్రే లింగయ్య, నంది కృష్ణారెడ్డి ,నల్ల లింగయ్య, ఎల్లంల మదార్, అంబటి రాజు ,జింకల మధు, వర్రే సురేష్,వేముల మహేష్ , ఏనుగుల నరసింహ, జింకల నిఖిల్, వర్రె మణికాంత్, వీరితోపాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన గ్రామ శాఖ అధ్యక్షులు అంకర్ల రమేష్ .

# ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికుడు రాగటి సురేష్ నీ పరామర్శించిన బీజేపీ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామానికి చెందిన రాగటి సురేష్ బిజెపి మండల కార్యదర్శి వృత్తిరీత్యా గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్ర గాయాలు అయి వారు నాగోల్ సుప్రజ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి వారిని పరామర్శించారు. వారితోపాటు మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామ్ రెడ్డి ఉన్నారు.

# దాతరపల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేయగా, కార్య నిర్వహకులు ప్రసాదం అందజేసారు.వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

# నిర్వాహకుల ఉదాసీనత వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని రైతుల ఆవేదన




**తొలి అక్షరం/నర్సింహులపేట మే 16:** మండల కేంద్రంలోని పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రానికి గత 25 రోజుల క్రితం వడ్లు తీసుకురాగా తేమశాతం పేరుతో కాలయాపన చేయడం మూలంగా గురువారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు తడిచాయని సమయానుకూలంగా మీరు కాంటాలు పెట్టిన ట్లయితే మా వడ్లు తడిచేవి కాదు అని రైతులు గుగులోతు లక్ష్మీ, నకిరేకంటి బుచ్చాలు, నిర్వాహకు లును అడగగా ప్రకృతి వైపరీత్యానికి మా తప్పిదము ఏం లేదని నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పడం తో అవాక్కైన రైతు, ఇకనైనా త్వరగా కాంటాలు పెట్టి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు

# శ్రీ కనక దుర్గాదేవి ఉత్సవ ఖర్చులకు మున్నూరు కాపు సంఘం 21,116 ప్రధానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో జూన్ నెల 4, 5, 6 తేదీలలో ఆలేరు పట్టణంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షికోత్సవం పురస్కరించుకొని, ఉత్సవ ఖర్చుల కొరకు ఆలేరు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయం వద్ద ఉత్సవ ఖర్చుల కొరకు ఆలయ కమిటీ వివిధ కుల సంఘాలను ఆర్థికంగా సహాయం కోరగా ఆలేరు మున్నూరు కాపు సంఘం సభ్యులు 21 వేల116 రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ కి కమిటీ సభ్యుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్, ఎలుగల అంజయ్య, పగడాల రాంబాబు, పత్తి రాములు,చిరిగే శ్రీనివాస్, యేలుగల కుమారస్వామి, పంతం కృష్ణ, ఎలుగల పాపయ్య,తోట నారాయణ, వెలుగల మహేందర్ , ఎలగల వెంకటేష్,మన్నే సంతోష్, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి జలాలు వృధాగా రోడ్డుపై పారుతున్న పట్టించుకోకుండా అలసత్వంతో వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తూ గోదావరి జలాల పైపు పగిలి 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారుతున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా గోదావరి జలాలకు సంబంధించిన పైపులైను పగిలి పాత ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో (గోద బిక్షపతి ఇంటి వద్ద) వృధాగా రోడ్డుపై పారుతున్న గోదావరి జలాల పైప్ లైన్ లీకేజీని పరిశీలించి నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారుతున్న అధికారులు పట్టించుకోకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శమని వెంటనే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 37 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలోని కృష్ణా గోదావరి జలాలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఎక్కడ ఉంటారో అర్థం కావడం లేదన్నారు.ఇప్పటికైనా మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడతాయని హెచ్చరించారు. పైస్థాయి జిల్లా అధికారులు చూసి చూడనట్టు ఉదాసీనంగా వ్యవహరించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, స్థానిక కాలనీవాసులు, మునుకుంట్ల ధనుంజయ్య, కీర్తి రమేష్, మాజీ వార్డు సభ్యులు బత్తిని శేఖర్, కొండూరు పాండు, పోలేపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు వరికుప్పల వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

● బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో...



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రాంనగర్ కాలనీలో నిరుపేద వడ్డెర కుటుంబానికి చెందిన వరికుప్పల వీరస్వామి కిడ్నీ సమస్యతో బాధపడుతు మృతి చెందడంతో కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయలు ఆర్థిక సహకారం మండల నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మరియు ఆత్మకూరు(ఎం) తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న,ఎండి ఆదిముద్దీన్, మజ్జిగ రాంబాబు, మాధ సత్తయ్య, కొండపల్లి అబ్బ సాయిలు, బొంత అంజయ్య , గర్దాసు లింగయ్య, కొండపల్లి నరసింహ, శ్రీహరి, ఓర్సు వెంకటయ్య, బొంత ఎల్లయ్య, కొమ్మరాజుల సత్తయ్య, కొమ్మరాజుల శ్రీను, వరికుప్పల శేఖర్, వరికుప్పల వెంకటయ్య, వరికుప్పల వీరేష్, కొమ్మరాజుల అడిమయ్య, కొమ్మరాజుల నాగరాజు, కొమ్మరాజుల శ్రీకాంత్, నాతి వినయ్, లోడి ప్రదీప్, తదిపరులు పాల్గొన్నారు.

# ఏపీ మాజీమంత్రి జోగి రమేష్ కుమారుని వివాహానికి బూడిద బిక్షమయ్య గౌడ్‌కి ఆహ్వానం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుని వివాహానికి హైదరాబాద్ లో శుక్రవారం రోజున కలిసి ఆహ్వానించారు.





# పెండ్యాల శ్రీనివాస్ కుమారుడు యొక్క కందుర్ ఫంక్షన్ అన్నారంకి హాజరై చిన్నారునికి ఆశీస్సులు అందించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ మే 16:** వరంగల్ జిల్లా నెక్కొని మండల కేంద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, సీనియర్ నాయకుల కె.వి సుబ్బా రెడ్డి, కుసుమ చెన్నకేశవులు,ఇదునూరి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షలు పోలిశెట్టి బాను, నెక్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి మాజీ వార్డ్ మెంబర్ దిలీప్ గట్ల వరుణ్‌లు చిన్నారుని ఆశీర్వాదం అందిచారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 3,75,000ల రూపాయలను అందించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన మెట్టు అంజిరెడ్డి కుమారుడు మెట్టు బాలకృష్ణారెడ్డి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ రూ 3,75,000/%-% చెక్కును మెట్టు అంజిరెడ్డికి అందజేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

# ఆనారోగ్యంతో బాధపడుతున్న ఖజా మొహినుద్దీన్ ఆసుపత్రిలో పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన ఖజా మొహినుద్దీన్ అనారోగ్యంతో నాగోల్ లోని సుప్రజా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసు కొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఖజా మొహినుద్దీన్‌ను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భగవంతుని ఆశీర్వాదం ఉంటుందని తెలిపి , ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మంచి వైద్యం అందిచాలని డాక్టర్లకు సూచించారు.

# కార్యకర్త పాడే మోసిన గొంగిడి మహేందర్ రెడ్డి

- దగ్గరుండి అంత్యక్రియలు!

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ బీఆర్ఎస్ యువజన నాయకుడు సదా ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. శుక్రవారం రోజున యాదగిరిగుట్టలో జరిగిన అంత్యక్రియలలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. సదా ప్రవీణ్ కుమార్ పాడే మోసి తుది వీడ్కోలు పలికారు.



# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - మండల విద్యుత్ అధికారి ఏఈ పాండు



**తొలి అక్షరం/నరసింహుల పేట మే 16:** నరసింహుల పేట మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా విద్యుత్ శాఖ మండల ఏఈ పాండు నాయక్. తొలి అక్షరం తో ఆయన మాట్లాడుతూమారుతున్న వాతావరణం దృశ్య గాలి దుమ్ములు మరియు వర్షాలు పడుతున్నాయి కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి మీ యొక్క పంట పొలాలలో మరియు మీ యొక్క ఇంటి పరిసరాలలో విద్యుత్ వైర్లు తెగినచో విద్యుత్ సిబ్బందికి తెలియచేయగలరు అలాగే మీ పశువులను మేపడానికి వెళ్లే సమయంలో మీరు అందుబాటులో ఉండి విడిగా వదిలి వేయకుండా జాగ్రత్త పడగలరు లేనిచో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి చనిపోయే అవకాశం ఉంది కనుక విద్యుత్ వైర్లు తెగినచో మీ సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరు మరియు బట్టలు ఆరవేయడానికి జిఐ దండం వైరు వాడకూడదు వీటిలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రవహించి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడగలరు విద్యుత్ సమస్యలు తలెత్తినచో మీరు నేరుగా వాటిని తాకకుండా మీ దగ్గరలో ఉన్న విద్యుత్ సిబ్బందికి తెలియజేయగలరు నరసింహుల పేట మండలంలో విద్యుత్ సిబ్బంది లైన్మెన్లు వారి పరిధిలోగల గ్రామాలు చలమయ్య లైన్మెన్ నెంబర్ 83339 95310వీరి పరిధిలో గల గ్రామాలు నర్సింహులపేట, కొమ్ములవంచ, రూప్లతండ, జయపురం, ముంగిమడుగు, రామన్నగూడెం, బుడక తండా, కౌసల్య దేవి పల్లి, బొజ్జన్నపేట దోమల లింగయ్య లైన్మెన్ నెంబర్ :83339 95296 వీరి పరిధిలోగల గ్రామాలు పెద్ద నాగారం, పెద్దనాగారం స్టేజ్, వంతాడపుల, పడమటి గూడెం, గొప్పతండ, వస్త్రం తండా, అజ్మీర తండ, జగ్గు తండావిద్యుత్ ప్రమాదాలు జరిగి ఏ ఒక్క ప్రాణం పోకూడదని విద్యుత్ భద్రత పాటించాలని విద్యుత్ శాఖ ఎన్పీడీసీఎల్ యొక్క ఆశయం మరియు ధ్యేయం దానికి ప్రజలందరూ సహకరించాలని మండల ప్రజలను తెలియజేశారు

# జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్‌కు ఆర్థిక సహాయం

### - అందించిన టీయూడబ్ల్యూజేహెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య..



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ గౌస్ పాషా సతీమణి ఇటీవల మృతి చెందడంతో తోటి విలేఖరులు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూ డబ్ల్యూ జే హెచ్ 143) సంఘం బాధ్యులు మానవతా దృక్పథంతో గౌస్ పాషా కూ మనో ధైర్యాన్ని అందించి, మద్దినేని గుట్టయ్య , గాడిపెల్లి శేఖర్, నల్లకుంట్ల కరుణాకర్ , నీరుటి లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , పద్మం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, తేజావత్ శ్రీను , గంధసిరి వెంకన్న , నవీన్ కుమార్ , పల్లె శ్రీనివాస్ , తప్పేట్ల రాజు , గుంటి శ్రీధర్, ఉమ్మగాని మధు , మద్దెల శ్రీను , ఇండ్ల మహేష్ సహచర మిత్రులంతా ఆర్థిక సహాయం 10500 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీ యూ డబ్ల్యూ జే హెచ్143 సంఘం జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య మాట్లాడుతూ మన కుటుంబ సభ్యులైనా తోటి జర్నలిస్టు కష్టాల్లో ఉన్నప్పుడు ఆ వ్యక్తి కి మనమందరం అండగా ఉన్నాం అనే మనో ధైర్యాన్ని ఆచరణ ద్వారా చూపడం జరిగిందని అన్నారు. భూఖ్య మోహన్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహన్, సీనియర్ పాత్రికేయులు దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎల్ఓసి అందజేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**తొలి అక్షరం/వనపర్తి:** హైదరాబాద్ బోయిన్ పల్లి కాలనీకి చెందినబత్తిన హరి కృష్ణ గత మూడు సంవత్సరాల నుండి బోన్ ట్యూమర్ కు సంబంధించిన సమస్యతో చాలా బాధపడుతున్నాడు . మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 4 లక్షల ఎల్ ఓ సి తక్షణమే ఇప్పించారు. నిమ్స్ డాక్టర్స్ తో మాట్లాడి వెంటనే శస్త్ర చికిత్స కు ఏర్పాట్లు చేశారు.హరికృష్ణ కుటుంబసభ్యులు చిన్నా రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# దోమలు పుట్టకుండా చూద్దాం... దోమలు కుట్టకుండా చూద్దాం

- ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలు
- దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, చికెన్ గున్యా మెదడువాపు వ్యాదులు సంభవిస్తాయి
- జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ
- ర్యాలీని ప్రారంభించిన డిప్యూటి డిఎమ్అండ్ హెచ్ ఓ డాక్టర్ వి విజయలక్ష్మి





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 16:** జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్త వరకు నిర్వహించిన ర్యాలీకి షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ ర్యాలీ లో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు డెంగు దినోత్సవం నివారణ స్లోగన్స్ చెపుతూ ర్యాలీ ని ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్త వరకు ర్యాలీని నిర్వహించడం జరిగింది. నినాదాలు దోమలు పుట్టకుండా చూద్దాం - దోమలు కుట్టకుండా చూద్దాం ప్రతి శుక్రవారం -డ్రై డే గా పాటిద్దాం అరికడదాం హరికడదాం.....దోమల వ్యాప్తి ని అరికడదాం ర్యాలీ అనంతరం డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా డెంగ్యూ మలేరియా ఫైలేరియా చికెన్ గునియా మెదడువాపు వ్యాధులు వస్తాయని తెలియజేశారు. మన ఇల్లు మరియు పరిసరా ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో అనా పిలస్ దోమ, క్యూలెక్స్ దోమ, ఏడిస్ దోమ మరియు అజ్మీరస్ దోమలు పెరుగుతాయి అని తెలియజేశారు. డెంగు వ్యాధి ఏజ్ ఈజిప్ట్ దోమ కుట్టడం వల్ల వస్తుందని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి చికెన్ గన్యా కంటే శరీరంలో నీ ఎక్కువ శక్తిని హరింప చేస్తుందని చెప్పారు. డెంగు వ్యాధి సరైన సమయంలో చికిత్స చేయించుకోనట్లయితే మనిషి చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. డెంగు వ్యాధి వచ్చిన 50 మందిలో ఒకరు చనిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. డెంగ్యూ దోమలు నీటిముందు నిల్వ ఉండే నీళ్లలో పెరుగుతాయని, ఈ దోమలు పగటిపూట కుదుతాయని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి వచ్చిన వారిలో తీవ్రమైన జ్వరము , శరీరం పైన ఎర్రని దద్దులు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి మరియు జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు తెలియజేశారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేదా ప్రభుత్వ ఆసుపత్రికి గాని వెళ్లి డెంగు యొక్క పరీక్షలు చేయించుకుని, చికిత్స చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, డాక్టర్ బిందు, డాక్టర్ ఉష, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ, ఏఎన్ఎంలు ఆశలు పాల్గొన్నారు.



# మండుటెండల్లో అడ్మిషన్లకై ఇంటింటి ప్రచారం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే16:** మహబూబాబాద్ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల సిబ్బంది మండుటెండలను సైతం లెక్కచేయకుండా 2025-26 విద్యా సంవత్సరానికి వంద శాతం ముస్లిం మైనారిటీస్ అడ్మిషన్లను 5 నుండి 8వ తరగతి వరకు భర్తీ చేయడానికి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఇప్పటికే 5వ తరగతి లోకి నాన్ మైనారిటీస్ సీట్లను లక్కీ డీప్ ద్వారా భర్తీ చేసినారు.సిబ్బంది గ్రూపులుగా విడిపోయి గ్రామ గ్రామాన తిరుగుతూ, ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసిన వారితో పాటుగా కొత్తగా అడ్మిషన్ కు అవకాశము ఉన్న ముస్లిం మైనారిటీస్ విద్యార్థులను ముస్లిం మత పెద్దలు , ఇమాములు, మౌజనుల ద్వారా కలుస్తూ దరఖాస్తు దారులకు పాఠశాలలో , ప్రభుత్వం ద్వారా అందుతున్న ఉచిత సౌకర్యాలు, నూతనముగా అమలుచేస్తున్న ఉమ్మడి మెనూ, తరగతుల నిర్వహణ, విద్యా ప్రణాళిక , పదవ తరగతి ఫలితాలు వివరిస్తూ అడ్మిషన్స్ అభ్యర్థిస్తున్నారని, పరిమితమైన ముస్లిం మైనారిటీస్ సీట్లకు ముందుగా వచ్చిన వారికి ముందుగా సీట్లు కేటాయించబడునని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు తెలిపారు.

# తెలంగాణలో కనుమరుగు అవుతామని భయంతో రోడ్లు ఎక్కి ధర్నాలు

- ఏమి తోచక ఫోటోలకు పోజుల కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు
- లింగరాజుపల్లి తాజామాజీ సర్పంచ్ ఎర్ర గీత, మండల కిసాన్ సేల్ నాయకులు ఎర్ర విఠల్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ మరియు కిసాన్ సెల్ నాయకులు ఎర్ర విఠల్ రెడ్డిలు ఒక ప్రకటనలో టిఆర్ఎస్ మరియు బిజెపి నాయకులు తెలంగాణలో కనుమరుగు అవుతామని ఏమి తోచక ఫోటోలు పోజులు కోసం రోడ్లు ఎక్కి ధర్నాలు పేరుతో రాజకీయం చేయడము సిగ్గుచేటు. గడిచిన 10 సంవత్సరాలలో రైతులను తాలు తరుగు పేరు చెప్పి రైసుమిల్లులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు సంపాదించి మింగుడు పడక డ్రామాలు ఆడుతున్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఏప్రిల్ నెలలోనే వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పక్షాన నిలబడి రైతుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు రోజులలో ఖాతాలలో డబ్బులు వేయడం జరుగుతుంది. ఇది తెలియక రాజకీయ పబ్బం కోసం రోడ్లు ఎక్కుతున్నారు. కానీ ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గరికి పోయి రైతులతో మాట్లాడితే గత పది సంవత్సరాల్లో కొనుగోలు కేంద్రాలలో ఎట్లా ఉన్నాయో ఈరోజు ఎట్లా నడుస్తున్నాయో రైతులే చెపుతారు అని లింగరాజుపల్లి గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎర్ర గీత మరియు ఆత్మకూరు(ఎం)మండల కిసాన్ సేల్ నాయకులు ఎర్ర విఠల్ రెడ్డిలు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# అకాల వర్షానికి ఆగమైన అన్నదాతలు....

- లబోదిబో అంటున్న అన్నదాత రైతులు...
- ఒకవైపు ప్రభుత్వం కొనుగోలు చేయాలని చెబుతున్న ...మరోవైపు అధికారుల నిర్లక్ష్యమా
- రైతులను ఇబ్బంది పెడుతున్న అధికారులు










**తొలి అక్షరం/నర్సింహులపేట మే 16:** మండల కేంద్రంలో పాటు పెదనాగారం. ముంగిమడుగు. రైతుల వద్ద నుండి వడ్లు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఐకెపి, పి.ఎ.సి.ఎస్, మండల మహిళా సమైక్యవారికి కొనుగోలు నిర్వహణ బాధ్యతలు అప్పగించగా ఈ యాసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాలను కొంత ఆలస్యంగా ప్రారంభించారు, గత 25 రోజుల నుండి రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగా నాలుగైదు గ్రామాలు తండాల రైతుల యొక్క ధాన్యాన్ని ఒకే సెంటర్ వద్ద అమ్మాలని నిర్వాహకులు సూచించడంతో రైతులు ఒకే కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో వడ్లు తీసుకురాగా పెద్ద ఎత్తున వడ్ల రాశులు ఏర్పడ్డాయి, రైతులు తెచ్చిన ధాన్యానికి మయిశ్చర్ నిర్దిష్ట శాతం రాకపోవడంతో రైతులు తమ యొక్క వడ్లను కొనుగోలు కేంద్రాలలోని 10, 15 రోజులు ఆరబోయగా మయిశ్చర్ కారణంగా జాప్యం జరగడంతో వడ్ల కాంటాలు ఆలస్యంగా ప్రారంభించిన నిర్వాహకులు, సీరియల్ ప్రకారం కాంటాలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పగా, రైతులు దిక్కు తోచని, గత్యంతరం లేని పరిస్థితులలో అక్కడే ఆరబోశారు, సిబ్బంది కొరతతో ఆరబోసిన వడ్లకు కాపలాదారు లేకపోవడం వలన పశువులదాణగా మారుతున్నాయని, నాలుగైదు గ్రామాలు, తండాల రైతుల యొక్క ధాన్యాన్ని ఒకే చోట కొనుగోలు చేయడం మూలంగా హమాలీల కొరత లారీల కొరతతో ఆలస్యం కావడం మూలంగా గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి కష్టపడి పండించిన పంట తడిచి ముద్దయిందని కన్నీటి పర్యంతమైనాడు వచ్చే వానకాలం సీజన్ కైనా ఏ గ్రామాలలోని రైతుల వడ్లు అదే గ్రామంలో కొనుగోలు చేయాలని లావుడియా నరేష్ తిర్మా తండ రైతు సూచించారు.

**రైతుల ఆవేదన... వడ్ల ఎగుమతి కాకపోవడం కారణంగా కాంటా పెట్టిన వడ్లు తడిసి ముద్దయిన తీరు..** మండల కేంద్రంలోని పి.ఎ.సి.ఎస్ వడ్ల కొనుగోలు కేంద్రంలో కాంటాఅయ్యి వారం రోజులు అవుతున్న లారీలు రాకపోవడంతో గురువారం రాత్రి కురిసిన వర్షానికి నిర్వాహకులు ముందస్తుగా తార్పలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో కాంటాబెట్టిన బస్తాలు తడిసి ముద్దయి నాయిఅని జాటోత్ సురేష్ తో పాటు 20 మంది రైతులుఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే కాంటాలు పెట్టాలని మండల రైతులు కోరారు.

# జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి.రవి రాథోడ్ , జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భముగా వైద్యాధికారి మాట్లాడుతూ, డెంగ్యూ వ్యాధి ప్రజారోగ్యానికి పెను సమస్యగా మారిందని ప్రజలు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషిచేస్తేనే నియంత్రించడం సాధ్యమవుతుందని అన్నారు.ఎందుకంటే, ఇది మానవ ప్రేరేపిత వ్యాధి. దోమల వృద్ధికి అనుకూలమైన పరిస్థితులను మనుషులే సృష్టిస్తు న్నారని అందువల్ల డెంగీ పీడ వదిలిపోవాలంటే దోమల నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, దోమలు వృద్ధి చెందకూడదంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు వంటివి ఇంటి చుట్టుపక్కల ఉండకూడదని, ఇంట్లో దోమలు కుట్టకుండా పొడుగు చేతుల చొక్కాలు, ప్యాంట్లు ధరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇలాంటి జాగ్రత్తలపై క్షేత్ర స్థాయిలో పనిచేసే వైద్య సిబ్బంది వాడవాడలా విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్




సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నివేదిక ప్రకారం గడిచిన రెండు దశాబ్దాల్లో ప్రపంచవ్యాప్తంగా 52 లక్షల డెంగీ కేసులు నమోద య్యాయని. ఏటా నలభై వేల మందిదాకా దీని మూలంగా మృత్యు వాత పడుతున్నారని, పేర్కొంటూ ప్రతి సంవత్సరం మే 16ను జాతీయ డెంగీ నిర్మూలన దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయిం చిందని ఆయన తెలిపారు.డెంగీ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన ఔషధం, టీకా అందుబాటులో లేవని డెంగీ సోకిన వారిని కుట్టిన దోమలు, ఇతరులను కాటు వేసినప్పుడు ఈ వ్యాధి వారికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని, అందువల్ల డెంగీ బారిన పడినవారు తప్పనిసరిగా దోమతెరల్లోనే నిద్రించాలని. డెంగీ వ్యాధి సోకిన 60శాతంవ్యక్తుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించవని ఇలాంటి వారి ద్వారా వ్యాధి ఇతరులకు వ్యాపించే అవకాశం ఉందని అందువల్ల డెంగీ విజృంభించిన ప్రాంతాల్లో విస్తృతంగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ ర్యాలీలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఆర్ఎంఓ లు డాక్టర్ జగదీశ్వర్ , హర్షవర్ధన్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్ఎన్ఓ సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి. రాజు, పురుషోత్తం , సబ్ యూనిట్ ఆఫీసర్ గోపి చంద్, శ్రీరామ్. ఎంపిహెచ్ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, కేవిఎన్ స్వామి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఈ కృష్ణ, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మహబూబాబాద్ సిబ్బంది, టీ హబ్, పాలియేటివ్ కేర్, డిఐసి మేనేజర్ విజ్ఞేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంతో వ్యవసాయానికి మేలు

**- మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి.**







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం వ్యవసాయ రంగానికి అత్యంత మేలు కలుగుతుందని మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం డోర్నకల్ మండలం చిల్కోడు రైతు వేదికలో జరగగా మరిపెడ ఎ డి ఒ విజయ్ చందర్ , కె వి కే శాస్త్రవేత్త క్రాంతి కిరణ్ లు మాట్లాడుతూ బయో మందులను, అనవసర రసాయనాలను అధిక మోతాదులో వాడ కుండా రైతులు జాగ్రత్తలను తీసుకోవాలి, వ్యవసాయ వ్యర్థాలను కాల్చి వేయకూడదని, భూసార పరీక్షలు తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, శాస్త్రవేత్త కిషోర్ కుమార్ , ఏ ఏ ఓ లు , రైతులు పాల్గొన్నారు.

## సీఎం సహాయంనిధి చెక్కులను అందజేసిన మాజీ ఎంపీపీ

**తొలి అక్షరం/గట్టు మే 16:** ఈ రోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయంలో గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గద్వాల పద్మావతి గద్వాల వెంకటేష్ చికిత్స నిమిత్తం 23,500 రూపాయలు చెక్కును చంద్రశేఖర్ నర్సింహులు కు చికిత్స నిమిత్తం 16,000 రూపాయలు చెక్కును. జగదీష్ తిమ్మప్పకు చికిత్స నిమిత్తం16,000 రూపాయలు చెక్కును. కమ్మరి లక్ష్మి లీలావతి కమ్మరి నాగరాజు కు చికిత్స నిమిత్తం16,000 రూపాయలు చెక్కును. జయమ్మ చిన్న నర్సింహులుకు చికిత్స నిమిత్తం9,500 రూపాయలు చెక్కును.నాయకులు గద్వాల తిమ్మప్ప, నాగరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలి
- కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** శుక్రవారం హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపడకుండా, నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మద్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలీస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం

- రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శి సమాచార భాగస్వామిగా ఉండుటకు శిక్షణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** ఇందులో భాగంగా గ్రామంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు గ్రామములో పనిచేస్తున్న గ్రామస్థాయి ఉద్యోగులకు ఒక సమాచార భాగస్వామిగా ఉండి గ్రామంలో అమలవుతున్న పథకాలన్నీ అమలుపరచడానికి కోసం పంచాయతీ కార్యదర్శి భాగస్వామిగా వ్యవహరించి ఒక పారదర్శకమైన పాలన అందించడానికి కోసం శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే స్నేహ పూర్వక పిల్లల గ్రామంలో మార్చటానికి కోసం చిన్న పిల్లల మనుగడ విద్య అభివృద్ధి భాగస్వామ్యం రక్షణ వంటి అంశాలపై కేంద్రీకరిస్తూ ఆ గ్రామము పిల్లల స్నేహపూర్వక గ్రామంగా మార్చుటకు శిక్షణ ఇవ్వడం జరిగింది అలాగే, పిల్లలపై జరుగుతున్న హింసలపై పిల్లలపై ఉన్న చట్టాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమము ముగింపులో గౌరవ జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ గారు శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులకు మరి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ ద్వారా జారీ కాబడిన ధ్రువీకరణ పత్రాలు జారీ చేయటం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి శిక్షణ ఇచ్చిన వీడివి అశోక్ కుమార్ (రిటైర్డ్ ఎంపీడీవో), మీర్జా మునవర్ బేగ్ మండల పంచాయతీ అధికారి డోర్నకల్ మరియు డి మురహరి రావు రిటైర్డ్ ఎంపీడీవో డిఎల్పిఓ కనకదుర్గ మహబూబాబాద్ మరియు డి ఎల్ పి ఓ తొర్రూర్ పుల్లారావు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న అర్హులకు పట్టాలు లేకున్నా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి




- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ ఆర్గనైజేషన్ కమిటీ సమావేశం వీరవెల్లి రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి కొర్రీలు లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన కూడా పట్టాలు లేవని సాకుతో అధికారులు అర్హుల జాబితా నుండి వారిని తొలగిస్తున్నారని ఇలా చేయకుండా పట్టాలు లేకుండా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తున్న కూడా ఇక్కడ ఉన్న అధికారులు అనేక కొర్రీలు పెట్టి అర్హులను జాబితా నుండి తొలగిస్తున్నారని ఇలా జరగకుండా అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు 67 గజాల లోపే కట్టాలని రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండాలని ఇంటి పట్టాలు ఉండాలని రేషన్ కార్డు లో పేరు ఉండాలని అనేక సాకులతో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ఇది సబబు కాదని అన్నారు అర్హుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు గత ప్రభుత్వం 58 జీవో కింద పట్టాలు ఇస్తామని కొంతమందికే ఇచ్చి చేతులు దులుపుకున్నదని అప్పుడు రాని పట్టాలు ఇప్పుడు ప్రజల దగ్గర ఎక్కడ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు పట్టాలు ఉన్నా లేకున్నా అర్హులైన వారందరికీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు. సమావేశంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్లు పాల్గొన్నారు.

## పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 16:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రెడ్డి బజార్ నందు ఆరోగ్య హాస్పిటల్ ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్.పేదలు, మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆస్పత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులను ప్రేమగా పలకరించాలని, వారి సమస్యలను తెలుసుకొని మెరుగైన సేవలందించాలని, వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే విధంగా సిబ్బంది ముందు ఉండాలని అన్నారు.వైద్యో నారాయణో హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు.



# డెంగ్యూ నియంత్రణ చర్యలు చేపట్టాలి







**● వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),మే16:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది,ఎంజీఎం నర్సింగ్ కళాశాల విద్యార్థినుల ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ కళాశాల నుండి ఐఎంఏ హాల్ వరకు డెంగ్యూ వ్యాధి అవగాహన ర్యాలీ నిర్వహించి ఎంజీఎం జంక్షన్ ప్రధాన కూడలిలో ప్ల కార్డ్ లతో మానవహారం నిర్వహించడం జరిగింది. తరువాత ఐఎంఏ హాల్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు జండా ఊపి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఐఎంఏ హాల్ నందు జరిగిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ..ఈ సంవత్సరం జాతీయ డెంగ్యూ దినోత్సవం నినాదం సమాజ భాగస్వామ్యంతో సత్వర నివారణ చర్యలు చేపట్టుట – పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టుట ద్వారా డెంగ్యూ వ్యాధి వ్యాప్తిని నియంత్రించాలని కోరారు.ఈ డెంగ్యూ వ్యాధికారక ఈడీస్ దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాధి సోకుతుందని, ఈ వ్యాధికారక దోమ మంచినీటిలో వృద్ధి చెందుతుందని కావున పరిసరాల పరిశుభ్రత పాటించడం ఇంటి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా చూడటం ద్వారా మరియు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించడం ద్వారా 90 శాతం వ్యాధిని అరికట్ట వచ్చని తెలిపారు.వ్యాధి ప్రభావిత ప్రాంతాలను ముందే గుర్తించి ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మరియు విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు చేయడం ద్వారా డెంగ్యూ వ్యాధి మరణాలను అరికట్ట వచ్చని తెలిపారు.గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన ప్రజారోగ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా కుట్టకుండా అర్బన్ మలేరియా సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయ పరుచుకొని డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. మరియు ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా జ్వరం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రిలకే వెళ్లి చికిత్స పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఆచార్య పతి, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్విని, జిల్లా మలేరియా అధికారి రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ ఏ ఎం ఓ మాడిశెట్టి శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ నాగిరెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు సదానందం, రాజశేఖర్,నర్సమ్మ, మధుకర్, నర్సింగ్ కళాశాల ట్యూటర్ స్వర్ణలత, సి సి నాగరాజు, వైద్య సిబ్బంది రాధాక్రిష్ణ, రత్నాకర్, కుమారస్వామి, చక్రపాణి, మసూద్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలా?

**● ఉద్యమకారుడు, పేద ప్రజల పెన్నిధి ఈటెల జోలికి వస్తే ఖబర్దార్: తెలంగాణ ముదిరాజ్ సంఘం.. ● పేదల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తే వ్యక్తిగతంగా ముదిరాజ్ కులం పై దాడిని ఖండిస్తున్నాం: పిడుగు కృష్ణ ముదిరాజ్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు**



**తొలి అక్షరం/గోదావరిఖని: మే16:** మల్కాజిగిరి పార్లమెంట్ ప్రాంతంలో పేదల ఇళ్లను ప్రభుత్వం అన్యాయంగా కూల్చుతుందని.. ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లిన క్రమంలో వారికి అన్యాయం చేయొద్దని పేదలకు అండగా నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పై వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని తెలంగాణ ముదిరాజ్ లోకం తీవ్రంగా ఖండిస్తుందని పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పిడుగు కృష్ణ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గానీ ప్రభుత్వాన్ని గాని పేదల పక్షాన ప్రజా సమస్యలను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు ప్రజలు ప్రశ్నిస్తూనే ఉంటారని ప్రభుత్వంలో ఉన్నవారు ప్రభుత్వ పార్టీ నాయకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంటుందని, అలా కాకుండా మమ్మల్ని ఎవరూ ప్రశ్నించవద్దు అనే విధంగా ఉద్యమకారుడు ముదిరాజుల ముద్దుబిడ్డ, పేద ప్రజల ఆశా పెన్నిధి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేద ప్రజల పక్షాన మాట్లాడితే.. వ్యక్తిగత దూషణలతో పాటు కులం పేరు తీసి ముదిరాజ్ కులాన్ని కించపరిచే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిపక్షాలను ప్రజలను భాగస్వామ్యులు చేయాలి కానీ ప్రశ్నించే వారిపై వ్యక్తిగతంగా దాడులకు దిగడం సరికాదని అన్నారు. ముదిరాజ్ కులానికి రాష్ట్రంలో సమచిత న్యాయం జరగకుండా అడ్డుకుంటున్న బడా కులస్తులు రాబోయే రోజుల్లో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అలాగే సంగారెడ్డి జిల్లాకు చెందిన నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట్లాడుతూ.. మా కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే ఈటెల రాజేందర్ నీ సంగతి చూస్తామని రౌడీలా మాట్లాడడం నీ స్థాయికి తగదని అలాంటి పరిస్థితి వస్తే ముదిరాజులు ఏకమైతే నీవు ఎక్కడ ఉంటావో గుర్తుంచుకో తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ముదిరాజు లోకానికి ఎంపీ ఈటల రాజేందర్ కి భేషరతు గా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఈటెల రాజేందర్ ఆదేశిస్తే ముదిరాజులు ఎక్కడికక్కడ మిమ్మల్ని, మీ పార్టీ కార్యక్రమాలను అడ్డుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పిల్లి శివయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్, అప్ప రాజు ప్రభాకర్, గైక్వాడి రజనీకాంత్, బొజ్జ రాజనర్సు, పిల్లి సంపత్, బర్ల మల్లయ్య, గొడుగు రవికుమార్, కన్నెబోయిన మహేందర్, తాళ్ల శ్యామ్, మంద రాజేష్, సుద్దాల సాయి చరణ్, మబ్బు వంశీ, నీలం కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం..



**తొలి అక్షరం/గద్వాల్ ప్రతినిధి మే 16:** గద్వాల్ జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకంపై శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అన్నారు.గ్రామ పంచాయతీ వారీగా లబ్ధిదారుల ఎంపికను త్వరగా పూర్తిచేసి, ఎంతమందికి ఇళ్లు కేటాయించారో, ఎంతమందిని అర్హులుగా గుర్తించారో, ఎంతమందిని నిరాకరించారో స్పష్టమైన జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అర్హత లేనివారి నిరాకరణకు గల కారణాలను కూడా జాబితాలో పేర్కొనాలని తెలిపారు.ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసి ఇందిరమ్మ ఇళ్లు పరిశీలనను పూర్తిచేయాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు.ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి అర్హత ఉన్నవారిని మాత్రమే ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,డిపిఓ నాగేంద్రం, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు,ఎల్డీయం శ్రీనివాస రావు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఒలు,స్పెషల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**తొలి అక్షరం/కోరుట్ల మే 16:** డబ్బా ప్రభుత్వ పాఠశాల పి.టీ.ఏం.సమావేశం జగిత్యాల జి ల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల చే పి. టీ. ఏం స మావేశం జరిగింది. ఈ సందర్భంగా డబ్బా ప్రభుత్వ పాఠశాలలో డబ్బా గ్రామ విద్యార్థులను చేర్పించడం గురించి తెలపండి జరిగింది ఈ కా ర్యక్రమం లో భాగంగా ముందస్తు బ డి బాట,అంగన్వాడీ పిల్లలను చే ర్చుకొనుట,గ్రామ పంచాయతి కా ర్యదర్శి శ్రీమతి రాంపెల్లి రవళి స భ్యుల సహకారం, డ్వాక్రా మహిళ లు, గ్రామ కుల సంఘాల, పెద్ద మ నుషుల సహకారం, కోరడమైనది. ప్రభుత్వ డబ్బా పాఠశాల లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు తనుగుల రమేష్,అమ్మ ఆదర్శ పా ఠశాల కమిటీ చైర్మన్ లింగం పెల్లి లక్ష్మి, డబ్బా తాజా మాజీ ఎం.పి టీ.సి.దేశెట్టి శాంతా –జీవన్, ఉపా ధ్యాయులు అల్లకట్టు సత్యనారా యణ,ఆడెపు నరేష్,అల్లాడి హరి ప్రసాద్,బొల్లు శంకర్,గ్రామ పెద్దలు జానా శంకర్,అంగన్వాడీ టీచర్ గం గామణి పాల్గొన్నారు

## రాజపేట మండలం బొందుగుల గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలోని గోధుమ కుంటకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకులు అక్కినపల్లి కృష్ణారెడ్డి(55)తండ్రి అక్కనపల్లి రామ్ రెడ్డి , డొంకెన అశోక్ (45) మరియు గోపగాని నాగమణి (40)లు ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పుప్పాల సిద్దులు, ఇప్ప వెంకటయ్య, టిఆర్ఎస్ యువజన నాయకులు గోల్లూరి శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీరప్ప గుడి సన్నిధానంలో హనుమాన్ మాలదారులకి అన్నప్రసాద వితరణ

**- శ్రీ సిద్దేశ్వర స్వామి ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎగ్గిడి ఉప్పలయ్య, ఎగ్గిడి సంపత్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలోని బీరప్ప గుడి సన్నిధానంలో హనుమాన్ మాలదారులకి శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆటో యూనియన్ అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య వారి కుమారుడు ఎగ్గిడి సంపత్ లు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిపించారు. హనుమాన్ మాలదారులు ఉప్పలయ్యని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వామి భక్తులు, మాలదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం )మండలం లింగరాజుపల్లి ,పల్లెర్ల గ్రామాల్లోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలను శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకుని లారీల కొరత లేకుండా లారీలను పంపించాలని కాంట్రాక్టర్ యాదయ్యను చరవాణి ద్వారా హెచ్చరించారు. సక్రమంగా లారీలను కొనుగోలు కేంద్రాలకు పంపించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించకపోతే కాంట్రాక్టును రద్దుచేయవలసి ఉంటదనీ, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో కాంట్రాక్టరు తక్షణమే లారీలను సమకూరుస్తానని కలెక్టర్ కి విన్నవించుకున్నారు. వీరివెంటా ఆత్మకూరు తహసీల్దార్ వి లావణ్య, ఆర్ఐ మల్లిఖార్జున్ రావు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు చిత్తర్ల నరేష్,రైతులు ఉన్నారు.

